VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★★ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర

	ఏజంటుద్వారా/పోస్టుద్వారా
నెలకు	రు. 4-70 రు. 5-00
3 నెలలకు	14-00 15-00
6 నెలలకు	28-20 30-00
సంవత్సరమునకు	56-40 60-00

దినపత్రిక 15 పైసెలు

ఆదివారంనంచిక 20 పైసెలు

చందా వివరాలు

సంపుటి 22 సంచిక 102 | విజయవాడ 27-6-72 మంగళవారం | 6 పేజీలు 15 పై.

గౌతమూలా ఉపాధ్యాయుని హత్య

గౌతమూలా, జూన్ 26

గౌతమూలా ప్రభుత్వ ఉపాధ్యాయిని ఆఫీసులో కాన్ఫరెన్సులో బస్సాత్రి చెస్టారంట్‌లో హత్య చేయబడినట్లు నే డిక్కడ తెలియ వచ్చింది.

కాన్ఫరెన్సులో ఎంపిన ధోరణి చేస్తుండగా బుర్రపు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి హత్య చేసినట్లు ప్రాథమిక వార్తలు తెలుస్తున్నాయి.

నిర్దిష్ట వనరుల ప్రస్తావనలేని 'పండకాలి' బడ్జెట్

సాధారణ చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీవేములపల్లి శ్రీకృష్ణ విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూన్ 26

ప్రభుత్వ విధానాలలోను, ఆలోచనా దృక్పథం లోనూ, మూలిక్యమైన మార్పురానిదే ఏనమస్యా పరిష్కారం కాదని, నిర్దిష్టమైన వనరులను సూచించకుండా దండకాల బడ్జెట్ వల్ల ప్రయోజనంలేదని, బడ్జెట్ పట్ల సర్వే నర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతున్నదని నేటి శాసన సభలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నిశితంగా విమర్శించారు.

31వేడేం బడ్జెట్ప్రసంగంలోగతంలో చేసిన కార్యక్రమాలను, భవిష్యత్తులో చేసే కార్యక్రమాలను వల్లించారు. కాని వూహించిన కార్యక్రమాల అమలుకు నిర్దిష్టమైన ఆర్థిక వనరులను తెలుపకపోవడం నిరాశాజనకంగా వున్నదని ఆయన అన్నారు.

సామాజిక న్యాయం పెరుగుటకు అనుగుణమైన విధానాలను పాటిస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు. ఇది కొత్తేమీకాదు. 1967 లోనే సంయుక్త కేంద్రీకరణ అరికట్టాలని, సామాజిక న్యాయాన్ని స్థాపించాలని ఇందిరాగాంధీ చెప్పారు. అప్పటినుంచి కమిషన్‌మీద కమిషన్‌లు వేశారు. ప్రకటనలపై ప్రకటనలు చేశారు. కాని ఫలితం శూన్యమని ఆయన విమర్శించారు.

కష్టించి ఉత్పత్తిచేసే వ్యవసాయ కార్మికుని చేతిలో భూమి లేకుండా భూస్వాముల చేతుల్లోనే వున్నది. వడ్డీ వ్యాపారాన్ని అనుమతించడంవలన పేద వర్గాల పరిస్థితి దారుణంగా వున్నది. ఉత్పత్తిచేసే కార్మికుని పరిస్థితి దుర్భరంగా ఉన్నది. ఉత్పత్తి చేసే కార్మికుడు అధికశాతంలో గుర్తింపు పొందుటలేదు. యాజమాన్యంలో పరిశ్రమలున్నాయి. ఈమూడింటిసమస్యలో ప్రభుత్వం మార్పులు తీసుకురావాలని అయన అన్నారు.

ప్రభుత్వ విధానంలో మౌలికమైనమార్పు రానిదే బడ్జెటు రూపకల్పన కిమ్మత్తు కూడ గిట్టుబాటుకాదని అయన చెప్పారు.

బడ్జెటు పరిధిని పరిశీలించినట్లయితే భరణం పెరుగుదలను, అదికద్రవ్యానికి ఎలాంటి ప్రయత్నం కనిపించకపోగా, వసూలు సేకరణ పేరుతో ప్రజాపీడన నెత్తిపైన పన్నుభారం మోపే ఆలోచన కనిపిస్తున్నది. ప్రజలను పెంచుకోవాలి పోటు పనే ఎవరం అంతరావాలని అయన అన్నారు.

ముగిసిపోయిన కార్యక్రమాలకు డబ్బు లేదని చెప్పుచున్న ప్రభుత్వం గ్రామీణ విద్యుదీకరణ, సహకారసంఘాల పునరుద్ధరణ వంటి తదితర కార్యక్రమాలను ఎలా అమలు జరుపగలదో అర్థంచేసుకోవాలని అయన అన్నారు.

ప్రభుత్వ రంగాలలో కోత విధించకూడదు

ఇంగోవర్, ఏమ్యుత్‌లాంటి ప్రధాన రంగాలలో కోత విధించకూడదు. కోత విధించినట్లయితే ఆర్థికక్షుణ్ణోగమనం సాధ్యం కాదని అయన అన్నారు.

రెవెన్యూ పెరిగిందని బడ్జెటులో చూపిస్తున్నారు. ఎక్సైజునుంచి పెరిగింది. కేంద్ర సహాయం, గ్రాంటులు, రైతులనుంచి గోళ్యాకగొట్టి వసూలుచేసిన లైవ్‌స్టాక్‌సెస్సు వల్ల రెవెన్యూ పెరిగింది తప్ప, ఇతర విధాన రైన ఆర్థిక వనరులను తెలుపలేదని అన్నారు.

డ్రైనేజ్ కార్యక్రమాలను చేబట్టమందానే డ్రైనేజ్‌సెస్సును బలవంతంగా వసూలుచేసే కార్యక్రమాన్ని చేపట్టటం మంచిది కాదని అయన ఉదహరించారు.

రిజర్వ్‌బ్యాంక్ ఓవర్‌డ్రాఫ్టులు చెల్లింద దానికి కేంద్రంనుంచి డబ్బుతెచ్చి చెల్లిస్తున్నారు, రిజర్వు బ్యాంకునుంచి తెచ్చినవి కేంద్రంనుంచి తెచ్చిన వడ్డీనిచ్చినంత దుష్టిత చూపడం తప్పడం లేదు. తీరకంగా అప్పులు చేసే వడ్డీ లేకుండా ఆర్థిక వనరులను సేకరించే కార్యక్రమానికి చిత్తశుద్ధిలో

(మిగతా 2వ పేజీలో)

కాంగ్రెస్ నాయకత్వంపై ధారియా విమర్శ

హైదరాబాద్, జూన్ 25

పార్టీ కార్యక్రమంపై విశ్వాసం లేని కాంగ్రెసు నాయకులను వ్రవాణాశాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా నేడిక్కడ విమర్శించారు.

పట్టణ కాంగ్రెసు సోషలిస్టుపోరం కార్యకర్తలు ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా కాంగ్రెసు నభ్యులను విమర్శించారు.

కాంగ్రెస్ సోషలిస్టు పోరం ఉనికిగూర్చి వస్తున్న వివాదాన్ని ప్రస్తావిస్తూ, సాంఘిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చే నాయకత్వం ఏర్పడేవరకూ కాంగ్రెస్ పోరంను రద్దుచేసే ప్రశ్నలేదని శ్రీమోహన్ ధారియా స్పష్టీకరించారు.

కాంగ్రెస్ సోషలిస్టు పోరం సభ్యులను సామాజిక ఇంజనీర్లుగా ఆయన అభివర్ణించారు. నృజనాత్మకమైన, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టడమే వారి ప్రధాన కర్తవ్యమని ఆయన చెప్పారు.

ప్రభుత్వ యంత్రాంగం ద్వారామాత్రమే సమాజంలో మౌలికమైన మార్పులు తీసుకు రావచ్చునన్న భ్రమలు పెట్టుకోరాదని ఆయన పోరం సభ్యులను హెచ్చరించారు.

సోషలిస్టు పంచ నుంచి వ్రక్రమార్గం పడుతున్న ఏ వ్యక్తినయినా, ఆ వ్యక్తి ఎంతటి హోదాలో వున్నప్పటికీ అట్టివారిని పోరం సభ్యులు ప్రతిపటించి తీరాలని శ్రీ మోహన్ ధారియా విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ప్రసంగిస్తూ, ప్రభుత్వం తల పెట్టిన భూసంస్కరణలను అమలుచేయడంపై కాంగ్రెస్ సోషలిస్టుపోరం సభ్యులు కృషి చేయాలని కోరారు.

భూ సంస్కరణల అమలు కార్యక్రమాన్ని ఈ సంవత్సరంలోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిశ్చయించిందని అయన అన్నారు.



సిమ్లాలోని రిట్రీట్ భవనం: భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, పాక్ అధ్యక్షుడు భుట్టో దీనిలో శిఖరాగ్ర చర్చలు జరుపుతారు.

దౌత్య సంబంధాల

పునరుద్ధరణపై సిమ్లా చర్చల్లో నిర్ణయం

కరాచీ పత్రికా గోష్టిలో భుట్టో ప్రకటన

కరాచీ, జూన్ 26

సిమ్లాలో జరిగే శిఖరాగ్ర చర్చలలో ఒప్పందం కుదిరినప్పటికీ, ఇప్పుడప్పుడే పాకిస్తాన్ సాయుధ దళాలు తగ్గించేప్రశ్న లేదని పాకిస్తాన్ అధ్యక్షులు భుట్టో అన్నారు.

ఈ సమావేశంలో దౌత్య సంబంధాల పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటారని చెప్పాడు.

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ సాయుధ దళాల సంఖ్యపై ప్రస్తుతం వున్న పరిస్థితిలో కొనసాగించడం జరుగుతుందన్నాడు. మొత్తం వివాదాలు పరిష్కారం అయ్యేవరకు, శాంతి వల్ల ధార్ చిత్తశుద్ధిని ప్రదర్శించే వరకు ప్రస్తుత సాయుధ బలాలసంఖ్యలో మార్పు వుండదు.

"భారతదేశం ఎప్పుడు దూరాక్రమణ చేశాడో, అందుకు పాకిస్తాన్ రక్షణశక్తిని తగ్గించే ఆలోచనలు దాగివున్నాయి" అని అన్నారు.

పాకిస్తాన్‌లో నిర్బంధ నుంచి చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ఇటీవల అన్నారు.

ఖైదీల సమావేశంలో ఉపఖండంలోని కొద్దుల్లాలు, స్వల్పకాల ప్రాంతీయ వివాదాల్ని పరిష్కారం జరుగుతుందన్నాడు.

కాశ్మీర్‌లో రాజకీయ ఖైదీలు లున్నారని వీరి శిఖరాగ్ర సమావేశానికి ఫిన్లాండ్‌లో వెళ్లనున్నామని.

ఉన్నత స్థాయిలో అంబాసిడర్ల మార్పుకు ప్రస్తుతించారన్నాడు.

అంతకు ముందు ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని ఇందిరాగాంధీ పాకిస్తాన్ పర్యటనకు వెళ్లనున్నట్లు వచ్చిన వార్తలను ఖండించారు.

కేరళ ప్రభుత్వ ఆర్డినెన్స్

విద్యార్థుల ఫీజులపై

తిరువనంతపురం, జూన్ 26

ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులు ప్రీ డిగ్రీ, బి. ఎ. బి. ఎస్. సి, బికాం. ఎం. ఎ. ఎం. ఎస్సీ. ఎం. కాం కోర్సుల్లో చెల్లించిన ఫీజులను క్రమబద్ధంచేస్తూ కేరళ ప్రభుత్వం నేడొక ఆర్డినెన్సును జారీచేసింది.

కేరళ నిశ్వనిర్వాహణాధికారి అనుమతించిన ఏ ప్రైవేటు కళాశాలనూ ఆర్డినెన్స్‌లో నిర్ణయించిన ఫీజుకన్నా ఎక్కువ వసూలు చేయరాదని ఆర్డినెన్స్‌లో స్పష్టం చేశారు.

ఆర్డినెన్స్‌లో పేర్కొనబడ్డ ఫీజులుకాక అదనంగా ఎలాంటి అదనపు ఫీజులను వసూలు చేయకూడదని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు.

బీహార్ అసెంబ్లీచే అవిశ్వాస తీర్మానం తిరస్కృతి

పాట్నా, జూన్ 26

బీహార్ ల్ కేబినెట్ నాయకత్వానగల కాంగ్రెస్ ప్రభుత్వంపై నేడు ప్రవేశపెట్టబడిన విశ్వాస రాహిత్య తీర్మానాన్ని బీహార్ శాసనసభలో తిరస్కరించింది.

తీర్మానంపై రొ మ్మి ది గంటంపాటు చర్చ జరిగింది. తీర్మానానికి అనుకూలంగా 56 ఓట్లు వ్యతిరేకంగా 172 ఓట్లు వచ్చాయి. తీర్మానంపై ఓటింగ్‌ కమ్యూనిస్టుపార్టీ, జనసంఘ్, సంయుక్త సోషలిస్టు పార్టీలు బహిష్కరించాయి.

భుట్టోలా హైకోర్టాక

లాహోర్, జూన్ 26

పాక్ అధ్యక్షులు జుల్ఫికర్‌ఆలీ భుట్టో నేడు కరాచీనుండి లాహోర్ వచ్చారు.

ఇక్కడ నేడు ఉండి రేపు మధ్యాహ్నం ధార్‌లోని వండీషన్ వెళ్తారు. ఆ తర్వాత సిమ్లా వెళ్తారు.

ఇరాన్‌లో డీజిల్ ఇంజన్ల ఉత్పత్తి కర్మాగారం

భారత్ భాగస్వామ్యంతో

టెహరాన్, జూన్ 24

భారతీయ సంస్థ భాగస్వామ్యంతో ఇరాన్‌లో డీజిల్ ఇంజన్ల ఉత్పత్తి కర్మాగారాన్ని నెలకొల్పుటానికి సంకల్పించినట్లు టెహరాన్ పత్రిక ప్రచురించిన వార్తపై టాస్ నేడు తెలియచేసింది.

ఈ కర్మాగారం సంవత్సరానికి 2 వేల డీజిల్ ఇంజన్లను, 2 వేల పంపులను ఉత్పత్తి చేస్తున్నది

ప్రస్తుతం ఇరాన్ భారతదేశంనుండి సంవత్సరానికి 1500 నుండి 2 వేల వరకు డీజిల్‌ఇంజన్లను దిగుమతి చేసుకుంటున్నది.

భారత్ వైఖరిపై కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, జూన్ 26

సిమ్లా శిఖరాగ్ర సభలో భారత్ వైఖరిపై చర్చించేందుకు కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల కమిటీ నేడు ఉదయం లిగి 90 నిమిషాలపాటు సమావేశమైంది.

రు. 30 కోట్ల లోటుతో బెంగాల్ వార్షిక బడ్జెట్

కలకత్తా, జూన్ 26

మొత్తం 90.95 కోట్ల రూపాయల లోటుతో పశ్చిమ బెంగాల్ వార్షిక ఆర్థిక మంత్రి శంకర్‌ఘోష్ నేడు శాసనసభలో ప్రవేశపెట్టారు.

రెవెన్యూపద్దులో 13.36 కోట్ల లోటుపుంది.

తీవ్ర కరువుపరిస్థితులదృష్ట్యా భూమి శిస్తు వసూళ్ళు వాయిదా వేయాలి

శాసనసభలో ప్రతిపక్ష సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 26

కామ్మర్గిలోని పలుప్రాంతాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొనివున్నందున దృష్ట్యా భూమిశిస్తు వసూళ్ళను వాయిదా వేయాలని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

ప్రశ్నోత్తర సమయం కొద్ది సేపు వాయిదా పడిన తర్వాత ప్రశ్నోత్తరాలు ప్రారంభమైనప్పుడు జిల్లా కేంద్రాలకు వెళ్ళిన సభ్యులు ఆ ప్రాంతాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని వున్నాయని, ఈ పరిస్థితుల్లో భూమిశిస్తు వసూళ్ళను వాయిదా వేయాలని కోరారు.

ప్రశ్నోత్తరాలు ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్ సభ్యులు ఎం. చెన్నారెడ్డి, కె. రామారెడ్డి, ఎం. సత్యనారాయణ, ఎం. ఆదినారాయణ, ఎం. రాజారెడ్డి, ఎం. సత్యన

పార్వతీపురం కుట్రకేసు విచారణ

అప్రూవర్ సాక్ష్యం కొనసాగింపు

విశాఖపట్నం, జూన్ 23

అప్రూవర్ వెంకటరత్నం తన సాక్ష్యాన్ని ఈ రోజు కూడ కొనసాగించారు.

కోర్టు హాలు బాగులేదు, పబ్లిక్ పనులు పేర్కొనబడిన పలితరం కొన్ని ప్రశ్నలను మార్చేందుకై అనుమతి ఇవ్వాలని ప్రాసిక్యూషన్ తరపున కోరడం జరిగింది.

సాక్షి ప్రారంభంలో చెప్పిన సాక్ష్యం పక్షపాతంగా ఉన్నదని, పోలీసులకు వ్యతిరేకంగా ఏదో ఒకటి చూపాలన్న ప్రయత్నాన్ని కూడా దీనిలో చూడవచ్చని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాసిక్యూషన్ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి సాక్షి నిరాకరించడం జరిగింది.

ఆ తరువాత

భూస్వాముల, మిల్లర్లనుండి నిల్వలస్వాధీనంచేసుకోవాలి

రేపల్లెతాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ విస్తృత సమావేశం తీర్మానం

రేపల్లె, జూన్ 22

రేపల్లె తాలూకాలో వున్న ధాన్యం అంతా ప్రభుత్వం అనమ్మత కారణంగా యితర ప్రాంతాలకు తరలింపబడింది. ఎంత అరికుము కొనాలన్నా నిత్యం దొరకటం లేదు. తిరిగి పండిలు వచ్చేవరకైనా తాలూకాలో వున్న కొద్ది నిత్యం నరిపోవు. అవి కూడా కిలో రు. 1.27 కి పెరిగిపోయాయి.

కనుక, భూస్వాముల, మిల్లర్ల, మధ్యదళారీల వద్ద వున్న నిల్వలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వున్న నిత్యం మైనా యితర ప్రాంతాలకు వెళ్ళకుండా అవుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ రేపల్లె తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గవిస్తృత సమావేశం తీర్మానించింది.

రేపల్లె తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ విస్తృత సమావేశం ఈ నెల 15 వ తేదీన రేపల్లెలో శ్రీ వేముల పెద్దబ్రహ్మయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 35 మంది హాజరయ్యారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మేకా రామకోటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణ సమస్యపై, భూసంస్కరణలపై ఆందోళన గురించి వివరించారు. జూలై 22 న జరుగనున్న సభ ముందు జరుగనున్న ప్రదర్శన ప్రాముఖ్యతను వివరించారు.

తర్వాత శ్రీ కాదుమూరు భూషణం, కంచర్ల మద్యారావు, కొమరబత్తుల భూషణం కరువుపరిస్థితిపై మాట్లాడారు.

ఈనెల చివర తాలూకా వ్యవసాయ కార్మిక సదస్సు జరపాలని,జూలై 22న జరిగే ప్రదర్శనకు వ్యవసాయ కార్మిక యువకులు ప్రదార్ధ దళాలుగా వెళ్ళాలని, భూసంస్కరణల ప్రాధాన్యతను గూర్చి తాలూకాలో కనీసం 25 వ్యవసాయ కార్మిక వాడలలో గ్రూపు సమావేశాల ద్వారా వివరించాలని సమావేశం అభిప్రాయపడింది.

ఆంధ్రప్రదేశ్ తాటిబెల్లం సహకార ఫెడరేషన్

నూతన పాలకవర్గం ఎన్నిక

నిడదవోలు, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ తాటిబెల్లం సహకార ఫెడరేషన్ నూతన పాలకవర్గం గత నెల 31 వ నిడదవోలులో ఎన్నుకోబడింది.

శ్రీ వుప్పరిక శీతారామయ్య (పశ్చిమ గోదావరిజిల్లా) అధ్యక్షులుగా, శ్రీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు (గుంటూరుజిల్లా) ఉపాధ్యక్షులుగా, శ్రీ పిల్లి సూర్యనారాయణ (తూర్పు గోదావరిజిల్లా) కోశాధికారిగా, శ్రీ యతులు గుత్తుల వెంకటేశ్వరరావు, వీరవల్లి భీమన్న, కేతా భీమరాజు, గుబ్బల నూర్యారావు, పిఠాని సత్యం. మట్టపర్తి శ్రీరామమూర్తి, అంకెం వెంకటపతి డైరెక్టర్లుగా ఎన్నుకోబడ్డారు.

నెల్లూరు జిల్లాలో రోడ్లు, బస్సుల అధ్వాన్న పరిస్థితి

రవాణా మంత్రికి వినతి

నెల్లూరు, జూన్ 26

రవాణా శాఖ మంత్రి (శ్రీ కె. ప్రభాకర రెడ్డి నెల్లూరు ఇటీవల వచ్చిన సందర్భంగా జిల్లాపరిషత్ హాలులో జిల్లాపరిషత్ చైర్మన్ (శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. సభకు జిల్లా కలెక్టరు (శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్ కూడా హాజరయ్యారు.

సభలో జిల్లా పరిషత్ చైర్మన్ (శ్రీ గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయని. వాటిని మరమ్మతు చేయటకు జిల్లాపరిషత్ సిద్ధంగా వున్నదనీ, అయితే దానికిగాను ఎం. పి. టి పన్నులు వసూలులో కొంత భాగం జిల్లా పరిషత్‌కు చెందే ఏర్పాటు చేయాలని అన్నాడు.

(శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ టౌన్ బస్సులు కూడా అధ్వాన్నంగా వున్నాయన్నాడు.

(శ్రీమతి రేదాం దమయంతీదేవి మాట్లాడుతూ కరాకాం చాలా దూరంగా వున్నందున స్త్రీలు ప్రత్యేక బస్సు లు చేయాల్సి వుందన్నారు.

బస్సు ప్రయాణికుల తరపున పురుగొండ సర్పంచ్ మాట్లాడుతూ బస్సుదొంగ పిరీతంగా పెరిగిపోవడం గురించి బస్సు యజమానులు ఎక్కువ లాభాలు గడించేందుకు రెండవ బస్సును ఆ యా రూట్లలో నడవనివ్వకుండా వుండేందుకు చేస్తున్న ప్రయత్నాలు గురించి వివరించారు.

ఆర్. టి. ఓ., ట్రాఫిక్ పోలీసులు ఆయా ప్రదేశాలకు వెళ్ళుటానే యజమానుల అనుకూలం కోసం బిస్టాండ్ వాని ఆ యా రూట్లు యి వ్వ కుండా కాంట్రాక్టు చేస్తున్నారన్నాడు.

మంత్రి (శ్రీ ప్రభాకరరెడ్డి సమాధానమిస్తూ తాత్కాలికంగానైనా ప్రభుత్వ స్థాయిలో ఆలోచనలు జరుగుతున్నాయన్నాడు.

రోడ్ల అధ్వాన్న పరిస్థితి, ప్రత్యేక బస్సులు. రూట్ల గురించి కూడ ప్రస్తావించాడు.

"నిబంధనల మేరకే పని"

ఆగ్నేయ రైల్వే ట్రైనో గ్రాఫర్ల సంఘం హెచ్చరిక

కలకత్తా, జూన్ 26

అలిండియా రైల్వే ట్రైనో గ్రాఫర్ల అసోసియేషన్,ఆగ్నేయ రైల్వేశాఖ వారిక సమావేశాలు కలకత్తాలోని గార్డెనరీచ్‌లో ఈ నెల 10, 11 తేదీలలో జరిగాయి.

తమ సంఘాన్ని గుర్తించాలని, ఇతర కేంద్రప్రభుత్వ సంస్థలలోని ట్రైనోగ్రాఫర్లతో గంటలవారీగా ఓవర్‌టైం యివ్వాలనే తమ కోర్కెలను యీ సమావేశం పునరుద్ఘాటించింది.

రైల్వే బోర్డు ట్రైనోగ్రాఫర్లు, పంతుల ట్రైనోగ్రాఫర్ల మధ్య వేతన వ్యత్యాసాలు తొలగించాలనీ, సీనియారిటీ అనీ తాత్కాలికంగానైనా సత్వరమే ప్రకటించాలనీ, ఉద్యోగ స్థిరీకరణ త్వరలో జరగాలని, ఉన్నతోద్యోగం ఖాళీను భర్తీచేయాలని, ఒక్కొక్కసారి ట్రైనీలు ఆపీసుకు ఒక ట్రైనోగ్రాఫరును కేటాయించాలని, లీవ్ రిజర్వు ట్రైనోగ్రాఫర్లను ఏర్పాటుచేయాలని, ట్రైనోటైపిస్టు పోస్టులను తీసివేయాలని కూడా యీ సమావేశం కోరింది.

తమ కోర్కెల సాధనలో అన్ని విధాల చేసిన ప్రయత్నాలు విఫలం కావటంతో "నిబంధనల మేరకు పని" ఉద్యమాన్ని ప్రారంభించాలని యీ సమావేశం నిర్ణయించింది.

జూనియర్ కాలేజీకై ఆందోళన

బెల్లంపల్లి యువజన, విద్యార్థి సంఘం హెచ్చరిక

బెల్లంపల్లి, జూన్ 26

ఆదిలాబాదు జిల్లా అసిపాబాద్ తాలూకా బెల్లంపల్లి లో జూనియర్‌కాలేజీ ఆవశ్యకతను గుర్తించి వెంటనే ఏర్పాటుచేసి విద్యార్థుల సమస్యలు తీర్చాలని, లేనిచో ఆందోళన కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని బెల్లంపల్లి యువజన, విద్యార్థి సంఘాలు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి హెచ్చరిక చేశాయి.

ప్రకటనలో యిలా వుంది:

బెల్లంపల్లి పట్టణంలో జిల్లా పరిషత్ హైస్కూల్, పి. ఎస్. ఐ. హైస్కూల్, జిల్లాపరిషత్ దారికల హైస్కూలువున్నాయి. బెల్లంపల్లికి ఆరుమైళ్ళ దూరంలోనుంటారు అనే గ్రామంలో ఒక హైస్కూలు వుంది. అసిపాబాద్‌లో ఒక హైస్కూల్ వుంది, మొత్తం ఈ ఐదు స్కూళ్ళలో 6 వేల మంది విద్యార్థి, విద్యార్థినులు చదువుతున్నారు. కానీ ప్రతి సంవత్సరం 10 వ తరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులు కాలేజీ చదువుకోసం దూర ప్రాంతాలు వెళ్ళి నానాదారుణ గురికావలసి వస్తుంది. అనేకమంది కాలేజీ చదువుకు స్వస్తి చెప్పవ

విశాలాంధ్ర

1972 జూన్ 27 మంగళవారం

పారిశ్రామిక విధానం

దేశ పారిశ్రామికాభివృద్ధిలో వచ్చిన మార్పుల కనుగుణంగా పారిశ్రామిక విధానంలో మార్పులు అవసరం అని కేంద్ర పరిశ్రమాభివృద్ధి శాఖామంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌధరి ఇచ్చిన హామీ నెరవేర్చాల్సి వుంది.

అంతేకాదు, ఆ మేరకు 1956లో పార్లమెంటు ఆమోదం పొందిన పారిశ్రామిక విధాన తీర్మానాన్ని సవరించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కూడా ఆయన చెప్పడించారు.

ఈ నిమిత్తంలో తన మంత్రిత్వశాఖ నైపుణ్యాన్ని ప్రణాళికా సంఘానికి వున్న దృక్పథానికి పత్రం తయారుచేసి పంపినట్లు ఆయన చెప్పారు. దానికి ప్రణాళికా సంఘం పంపిన సమాధానాన్ని పరిశీలించటం జరుగుతోందనీ, యిది పూర్తి అయిన తర్వాత చాలుసూచించిన మార్పులకు నిర్దిష్ట స్వరూపం యివ్వ బడుతుందని ప్రకటించారు.

ఆయన యిప్పుడు చెప్పిన దానిబట్టి చూచినా, యిదివరలో చేసిన వాదనలను పరిశీలించినా ఒక్క- అంశం స్పష్టమౌతుంది. 1956 లో సమగ్ర చర్చల ఫలితంగా రూపొందించబడిన పారిశ్రామిక విధాన తీర్మానంలో సంయుక్త రంగానికి వీలుకల్పించబడలేదని, అందువల్ల పారిశ్రామికాభివృద్ధి కుంటుపడుతున్నదనేదే ఆ అంశం.

1953 లో అవడి 'సోషలిస్టు తరహా' సమాజ స్థాపన అంటూ అస్పష్టంగా కాంగ్రెసు తన లక్ష్యాన్ని నిర్వచించిన తర్వాత వచ్చిన ప్రభుత్వ విధానాలలో మాత్రం ఫలితంగా ఆమోదింపబడ్డదే యీ పారిశ్రామిక విధాన తీర్మానం. కీలక మైన పరిశ్రమలలో ప్రభుత్వ రంగానికి అధికతర ప్రాధాన్యత వుండాలనీ, ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేటు రంగంకూడా ప్రక్క- ప్రక్కనే అభివృద్ధి చెందటానికి అవకాశం కల్పించే 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ' దీనితో ప్రారంభమైంది. రెండవ ప్రణాళికనుండి యిప్పటివరకూ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాల్లో యిదే ప్రధానాంశంగా వుంటున్నది.

ఈ మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో గుత్తపెట్టుబడుల ప్రాబల్యాన్ని నిరోధించడానికి అవలంబించిన లైసెన్సింగ్ పద్ధతి మూలంగా వాటి పట్టు ఏమీ సడలక పోగా యీ 15 ఏండ్లలో మరింత పెరిగింది. మన ఆర్థిక వ్యవస్థను యీనాడు తమ గుప్పెట్లో పెట్టుకొని శాసిస్తున్నవి గుత్త పెట్టుబడిదారీ సంస్థలే అని ప్రభుత్వం నియమించిన వివిధ కమిటీలు సమర్పించిన నివేదికలవల్ల వెల్లడైన తర్వాత పారిశ్రామిక విధానంపై యిటీ వలతిరిగి చర్చ ప్రారంభమైంది. దీనిలో భాగంగానే సంయుక్త రంగం అన్నది ప్రముఖంగా చర్చనీయాంశమైంది.

ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుండి ఋణాలు పొందిన కంపెనీల నిర్వాహణాధికారంలో వాటికి స్థానం కల్పించటానికై ముందుగా యీ సూచన చేసింది దత్తు కమిటీ. కాగా రాను రాను అది మిశ్రమ ఆర్థిక వ్యవస్థలోకన్నా ప్రైవేటురంగానికి అధిక ప్రాముఖ్యం కల్పించేందుకై వుద్దేశింపబడినట్లు ప్రభుత్వ వర్గాలు చేస్తున్న వాదనలనుబట్టి, యిస్తున్న వివరణలనుబట్టి తెలుస్తున్నది. ఇందుకు యిప్పుడు మంత్రిగారు చెప్పినదాంట్లోనే ఉక్కు- రంగం విషయంలోచేసిన ప్రస్తావన తాజా ఉదాహరణ.

ఈ రంగంలో ప్రైవేటురంగానికి 1956 పారిశ్రామిక విధాన తీర్మానంలో స్థానం కల్పించలేదని, అది దానిలో ఒక లోపంగా చేర్కొన్నారు. కీలకమైన ఉక్కు-, ఇంజనీరింగ్ లాంటి పరిశ్రమల్లోనైనా ప్రభుత్వరంగానికి ప్రాధాన్యత వుండాలని భావించి సందువల్లనే ప్రైవేటు రంగంపై యిప్పుడు మంత్రిగారు "లోపం"గా భావిస్తున్న 'ఆంక్షలు' పెట్టడంజరిగింది. ఇవి సరిగా అమలుజరిగాయా అంటే అదీలేదు. కాగా యిప్పుడు అనలు గుత్త సంస్థలు చట్టాన్ని ధిక్కరించి వ్యవహరించడానికివిధాన లలో మార్పు పేరిట ఆమోదముద్ర వేయాలనేదే 1956 తీర్మానం మారాలని చేస్తున్న వాదనల్లోని ఆంతర్యం.

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ నల్లనే గుత్తపెట్టుబడులు బలపడ్డాయనీ, వాటిని జాలీయంచేయాలని కాంగ్రెసులోని ప్రగతిశీలవాదులతోసహా అఖిలపక్ష ప్రజాతంత్ర శక్తులు యీనాడు కోరుతున్న సమయంలో 'సంయుక్తరంగం' పేరిట వారిని బుజ్జగించి యింకోధి కాదకారాలు కల్పించాలనే యత్నం ప్రమాదకరమైన ధోరణికి చిహ్నం.

ఎన్ని నినాదాలు చేసినా గుత్త పెట్టుబడిదారుల విషయం పట్టేనటికి ప్రభుత్వం చూపుతున్న మెతకదనం ఆనకాగా ఏగుకొని యితర రంగాల్లో తలపెట్టిన సంస్కరణలను కూడా అభివృద్ధి నిరోధకములు ప్రతిఘటిస్తున్నారు. ఈనాడు భూసంస్కరణలను వ్యతిరేకంగా చేయబడుతున్న వాదనల్లో ప్రభుత్వవర్గాలకి లాభదాయకమన్న విషయం గమనార్హం.

ప్రభుత్వ విధానాల్లో వ్యత్యాసమౌతున్న యీ సందర్భంలో అనుకూలంగా ప్రజల్ని కోస్టపలసిన కర్తవ్యం యీనాడు మరింత ప్రధానంగా మన ముందున్నది. ఇందుకై గుత్త వ్యతిరేక అతి వాద, ప్రజాతంత్ర శక్తుల సమైక్య పోరాటాలు అవసరం.

డివిడెంట్రాప్ జన్మదినోత్సవం

గుంటూరులో

నిజాంపట్నం, జూన్ 26 పట్టణ యువజనసంఘ ప్రధాన కార్యకర్త శ్రీ శంకరం డివిడెంట్రాప్ జీవిత గుంటూరులో వారాంతమహోత్సవాలు యువ విశేషాలను వివరించాడు.

జనాభా ఛత్రవ్యాప్తి సంఘం 15 వ వార్షికోత్సవ సమావేశాలు జరుపుతోంది. ప్రారంభోత్సవ సభలో అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ శ్రీ [illegible] ప్రసంగించారు.

జీవితరంగాలన్నింట్లోనూ సోవియట్ మహిళల ముందంజ ! సోవియట్ బాలబాలికల బంగారు భవిష్యత్తుకు పూలబాటలు ! !

సోవియట్ యూనియన్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జుల పరశాదేవి పర్యటనానుభవాలు

ఏప్రిల్ 23 తవదీన ఏయిర్‌ఇండియా బోయింగ్ విమానంలో ఢిల్లీలో బయలుదేరి ఇండియా టైం ప్రకారం మాస్కోలో సాయంత్రం 5 గం. దిగాం. అక్కడ మాస్కో, టైం ప్రకారం 30 ని. ముందున్నపుడు నేత బోయింగ్ విమానం కదులుతోంది. మాస్కోలోని వ్యాపార సంబంధాలు చూస్తూన్న లోకల్ గైడ్ నుండి ఆమె వివరాలు తెలుసుకొన్నాను. మేము పరిచయాలు చేసుకొన్నాం. మేము పరిచయాలు చేసుకొన్నాం. మేము పరిచయాలు చేసుకొన్నాం

అస్సాంలో వరద బీభత్సం 26 మంది మృతి

వెయ్యి మంది గల్లంతు

షిల్లాంగ్, జూన్ 25

అస్సాం వరద బీభత్సంలో యింతవరకు 26 మంది చనిపోయారని తెలుస్తున్నది. వీరిలో అనేక మంది చిన్న పిల్లలున్నారు.

నౌగాంగ్, కామరూప్, కచార్ జిల్లాలలో మొత్తం వెయ్యిమంది గల్లంతు అయినట్లుకూడా అధికారుల సమాచారం ద్వారా తెలుస్తున్నది.

అస్సాంలో వరదలు హాంగులవారుతున్నాయి. వినాశకరంగా ఆస్తి నష్టం జరుగుతున్నది. వరదల ప్రాభల్యమై 7 రోజులైనా తగ్గే సూచనలు కనపడటంలేదు. నౌగాంగ్‌జిల్లాలో అధికంగా నష్టాలు సంభవించాయి. 6 వేల ఇండ్లు కూలిపోయాయి. 15 వేల పశువులు వరదలో కొట్టుకపోయాయి.

మిగతారాష్ట్రాలలోని పరిస్థితితో పోలిస్తే మెరుగు కనపడటంలేదు.

చార్పోట్ సబ్‌డివిజన్‌లో 42 వేల 40 ఎకరాలలో వేసిన నిలబడింది. పదులు తినడానికి కట్టలు త్రెంతక ప్రవహించి తున్నాయి.

నీల్‌వార్ సబ్‌డివిజన్‌లో కోటి 60 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. 12 వేల గృహాలు ధ్వంసం అయినాయి.

నౌగాంగ్‌జిల్లా మయరి గ్రామం ఎవరిగా వుండసి గ్రామ ప్రజలు తరలి వెళ్ళిపోయారని అధికారులు తెలియచేశారు. జూన్ 21న కనిపించని పోయి మొత్తం గ్రామం కొట్టుకపోయింది.

ముఖ్యమంత్రి పర్యటన

ముఖ్యమంత్రి శ్రీ శరత్ చంద్రసిన్హా వరదకు గురైన ప్రాంతాలలో పర్యటించారు.

నౌగాంగ్ ప్రాంతాల నుండి 2 లక్షల 50వేలమందిని తరలించారు. వారిని సహాయ శిబిరాలలో చేర్చారు.

సిలిగురిలో కర్ఫ్యూ

పై న్యం రావింపు

సిలిగురి, జూన్, 25

సిలిగురిలో నేటి మధ్యాహ్నం జరిగిన ఒక ఘటన దృష్ట్యా నిరవధికంగా కర్ఫ్యూ విధించబడింది. సైన్యం రప్పించబడింది. నేడు జరిగిన దౌర్జన్య ఘటనలో నలుగురు గాయపడ్డారు. ఒక హోటల్ కార్మికునికి యజమానికి మధ్య చేతనం విషయంపై వచ్చిన వివాదంలో కార్మికుని పక్షాన స్థానిక యూనియన్ కాంగ్రెస్, ఛత్ర పరిషత్‌లు నిలిచాయి. ఆ సమయంలో హోటల్ లోపలనుండి ఎవరో రివాల్వర్‌తో కాల్పులు జరిపారని. ఇద్దరు ఛత్ర పరిషత్ కార్యకర్తలు హోటల్ కార్మికుడు గాయపడ్డారు.

ఆ తరువాత జరిగిన ఘటనల్లో మరో ఇద్దరికి కత్తిపోట్లు తగిలాయి.

హోటల్ యజమాని, అతని సోదరునిపై సహా 35 మందిపై పోలీసులు ఆరోపణ చేశారు.

సిలిగురి పట్టణం మధ్యలో కాల్పులు. ఇతర దౌర్జన్యాలు ప్రారంభమవటంతో కర్ఫ్యూ విధించబడింది.

కొత్త పద్ధతుల్లో గృహ నిర్మాణాల పథకానికి నిధి వసూళ్లు

త్రిచూర్, జూన్ 25

కేరళ ప్రభుత్వం తలపెట్టిన ఒక లక్ష గృహాల పథకానికి సహాయపడే నిమిత్తం ఒక టీ స్టాల్ యజమాని ఒక కొత్త పద్ధతిని అమలులో పెట్టారు.

గొపి అనే వీధుల టీ స్టాల్ యజమాని తన కౌంటర్ వద్ద సీసీ చేసిన ఒక పెట్టె పెట్టి హోల్‌కు వచ్చేవారు ప్రతి టీ కప్పుకు రెండు పైసలు అంపులో చేయాలని టీకి చెల్లించే డబ్బులో రెండు పైసలు మినహాయించుకోవాలని కోరుతున్నాడు.

ఈ వద్ధతి లక్ష గృహాల పథకంలోని చివరి గృహనిర్మాణం పూర్తయ్యేవరకు కొనసాగుతుందని డబ్బును అప్పుడప్పుడు తత్సంబంధమైన అధికారులకు పంపడం జరుగుతుందని ఆయన చెప్పారు.

గురజలమోటిలో పోలీసు కాల్పులు

10ఏళ్ల బాలిక మృతి

హైదరాబాద్, జూన్ 26

వరంగల్ జిల్లా గురజలమోటి గ్రామంలో శనివారంనాడు 200 మంది ప్రజలపై పోలీసులు కాల్పులు జరపగా 10 సంవత్సరాల బాలిక అక్కడికక్కడే మరణించింది.

ఇక్కడి పోలీస్ కేంద్ర కార్యాలయానికి అలస్యంగా అందిన వార్త ఈ విషయం తెలిపింది. ఉగ్రవాదులపై గాలింపు జరుపుతున్న పోలీసుల బృందం ఆ గ్రామానికి వచ్చినప్పుడు 400 మంది గ్రామస్థులు పోలీసు అసు నిరోధించారు. పోలీసులు వారిని హెచ్చరిస్తున్న సమయానికి గ్రామ ప్రజలు గుంపుగా పోలీసులపై రాళ్ళు విసరటం ప్రారంభించారు. పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపినప్పటికీ గుంపు వెనుకకు తగ్గలేదు. ఆత్మరక్షణార్థం పోలీసులు గుంపుపై కాల్పులు జరపవలసి వచ్చింది.

ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలో పోలీసులకు కూడా గాయాలు తగినట్లు అధికారులు తెలిపారు.

గోపాలవారిపల్లిలో ముగ్గురి హత్య

హైదరాబాద్, జూన్ 26

కడపజిల్లా గోపాలవారిపల్లిలో శ్రీ యస్. చెన్నారెడ్డి ఇంటిపైన గత శనివారం 15 మంది వ్యక్తులు దాడి చేయగా ముగ్గురు వ్యక్తులు మరణించారు, 5 గురు గాయపడ్డారు.

ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అలస్యంగా అందిన వార్త ఈ విషయం తెలిపింది.

ఆ ఇంటిపై దాడిచేసినవారు శ్రీ చెన్నారెడ్డి లంకమీసి, తారమా, పిల్లయ్యారెడ్డిలని మరోవ్యక్తిపై తుపాకి కాల్పులు జరిపి హత్యచేశారని పెదలిపుత్రి పోలీసుస్టేషన్‌లో శ్రీ చెన్నారెడ్డిచేసిన ఫిర్యాదులో పేర్కొన బడిందని ఆ వార్త తెలిపింది.

వైతులను బేషరతుగా విడుదలచేయాలి

తమిళనాడ్ కమ్యూనిస్టు పమితి డిమాండ్

పుదుచ్చేరి, జూన్ 25

ఉప్పుపై వేస్తు హెచ్చింపును వ్యతిరేకంగా అందోళన పనిసందర్భంగా అరెస్టుచేయబడ్డ కి వేల మంది రైతులను బేషరతుగా విడుదల చేయాలని తమిళనాడు కమ్యూనిస్టు సమితి నెలవారీ ప్రభుత్వానికి పిజ్ఞప్తి చేసింది.

ఒక సాధారణ పూర్వకమైన పరిస్థితిని సృష్టించేందుకు రైతు ప్రతినిధులతో చర్చించాలని సమితి ముఖ్యకార్యదర్శి ఒక లేఖలో కోరింది.

ఆరెస్టు అయిన రైతుబంధుల్ని వెంటనే కనబడుస్తున్న అమానుష ప్రవర్తనను సమితి ఖండించింది. వీరిని రాజకీయ ఖైదీలుగా పరిగణించాలని డిమాండ్ చేసింది.

నుద్రాసు నగరంలోని కొన్నివ్యతిరేకంపై జరిగిన దాడిని సమాచేశం ఖండించింది. దాడులవల్ల నష్టపోయిన సంస్థలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది.

కాశ్మీర్‌కు 1947 నాటి ప్రతిపత్తి పునరుద్ధరణ

— షేక్ అబ్దుల్లా వివరణ

న్యూఢిల్లీ, జూన్ 26: ప్రధానమంత్రి, పార్లమెంట్ సభ్యుల విందు సందర్భంగా పార్లమెంటులో కాశ్మీర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంద్వారా ఉపఖండంలో శాశ్వత శాంతి ఆవ్యాన్ని సాధించవచ్చునని షేక్ అబ్దుల్లా పేర్కొన్నారు.

శ్రీనగర్ బయలుదేరేముందు ది. 25 ఎ విలేకరికి 45 నిమిషాలపాటు షేక్ అబ్దుల్లా ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజం విలువలు భారత్ వైపు కాశ్మీర్ ఆకర్షించబడే విధంగా చేశాయన్నారు. ఈ విలువలను భారతదేశం అనుసరిస్తున్నదనే కాశ్మీర్ ప్రజల విశ్వాసం 1959 తరువాత ఘటనలవల్ల తొంగిచీయింది, అందుపల్ల ఆమోదించిన ఆ విలువల ప్రాతిపదికపై సంబంధాల పునర్నిర్మాణానికి కృషి చేయటానికి చాల ఆసక్తిరోవున్నానని చెప్పాయి.

ఇంటర్వ్యూ పూర్తి పారం యీ క్రింది విధంగా వుంది:

ప్రశ్న: షేక్ సాబ్, కొన్ని విలువల దృష్ట్యా కాశ్మీర్ ప్రజలు భారతదేశం వైపు ఆకర్షించబడ్డారని ఇటీవల మీరు చెప్పారు. (ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సోషలిజం విలువలు) ఈ విలువలు బలహీన పడటం కాశ్మీర్ ప్రజల్లో ఓ భ్యా సం నన్నగిల్లటానికి, దురభిప్రాయానికి దారి తీసింది ఇప్పుడు వాతావరణం మారింది. ఈ విలువలను పటిష్టవంతం చేసేందుకు మీరుకృషి చేస్తే, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సోషలిజం కశ్మీరుకు సహాయం చేయరా?

అబ్దుల్లానమాధానం: కాశ్మీర్-భారత్‌లను దగ్గరకు తెచ్చిన విలువలకు నేను కట్టుబడే వున్నాను. అయితే కాశ్మీర్ ప్రజలు అనుభవాలనుండి ప్రస్తుత అంశాలను చూస్తారు. 1931, 1945 లలో కాశ్మీర్ ప్రజలు తమ ప్రభుత్వ విముక్తికై పోరాడినప్పుడు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూలు ఆ తర్వాతాలను బలపరిచారు. మహాత్మా గాంధీ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సోషలిజం ఎవిధంగా ప్రభుత్వాన్ని నిలబెట్టాయో ప్రత్యక్షంగా చూశారు. కాశ్మీర్ ప్రజలు ప్రభుత్వాన్ని నిలబెట్టాలని ఆయన ఆశించారు.

భారతదేశంలోని ఏదైనా ప్రాంతంలోనికి తుఫాన్లు తోడ్చాటుగా సహాయాన్ని పంపిందాడు. కాశ్మీర్ ప్రజలు ఏమి పోరాటానికి వారు ప్రకటించిన పరిస్థితి భిన్నమైనది. 1947 లో ఫాల్‌లో భిన్నమైనది. 1947 లో ఫాల్‌లో ఏకీకరణ సమస్య ప్రస్తావనకు రాచ్చినప్పుడు నాయకత్వాన్ని గల ప్రజాపమైన పార్టీ నేషనల్ కాన్ఫరెన్సు విలీనాన్ని బలపరిచింది. మహారాజా సంతకం చేసిన అప్పటి ఒప్పం దానికి తోడ్పాటు నిచ్చాము ఆ ఒప్పందం రక్షణకమ్యూనికేషన్లు, రక్షణ వ్యవహారాలకు సంబంధించినది. ఈ ఒప్పందానికి రాజ్యాంగంలో 370 వ ఆర్టికల్ ద్వారా స్థానం కల్పించబడింది.

విలీనం సమయంలో కాశ్మీరులో పరిస్థితి భిన్నంగా వున్నది. భారత దేశంలో ఉన్నటి ఆక్యంకొరకు పనిచేస్తూనే తమ ప్రత్యేకతను కాపాడుకోవాలని కాశ్మీర్ ప్రజలు భావించారు ఇటువంటి పరిస్థితిలో అప్పటున్న అంశాలను పరిగణనలోకి రీసుకోవడంద్వారా సమతూకాన్ని సాధించారి. దీనిని సాధించేందుకు ఆర్టికల్ 370 ను రూపొందించడం జరిగింది.

ఈ ఒప్పందంలో నాకు భాగస్వామ్యం వున్నది. ఈ ఒప్పందాన్ని గౌరవించాలనే కాశ్మీర్ ప్రజల డిమాండ్‌ను బలపరుస్తూ వచ్చాను.

తదుపరి స్వయం ప్రభుత్వ ప్రతిపత్తి పునరుద్ధరించాలని కాశ్మీర్ ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్న: కేంద్ర రక్షణ, కమ్యూనికేషన్లు, విదేశీ వ్యవహారాలు కేంద్ర అంశాలుగా వుంటూ కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి యిచ్చామని ఎందుకు దొక్కిన చెబుతున్నారు. మొత్తం భారత దేశాన్ని దృష్టిలో పెట్టుకునన్నప్పుడు యిది వేర్పాటు ధోరణులను ప్రోత్సాహమిచ్చి, సెక్యులరిజం, ప్రజాస్వామ్యం కష్టాలను బలహీనపర్చదా?

సమాధానం: కాశ్మీర్ స్వయంప్రతిపత్తి స్థితి పునరుద్ధరించాలని నేను కోరటానికి కారణం 1947 పరిస్థితి యింకా వుండటమే. కాశ్మీర్‌లో పరిస్థితి భారతదేశంలోని పూర్వపు రాష్ట్రాలు హైదరాబాద్, భోపాల్ లకు భిన్నమైనది. 1947 లో ఫాల్‌లో విలీనం

పశ్చిమ గోదావరిజిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు
1972-73 వ సం॥రములో అహోరదినుసులు
సరఫరాచేయుటకు

రీ టెండర్లు పిలవడమైనది

సీల్డు టెండర్లు సకలులో (టెండరు కాపీలు) యీ దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయములో ది 28—6—72 వ తేదీ మధ్యాహ్నము 3-30 గంటల వరకు ఫుచ్చుకొనబడును. వాటిని ది 28—6—72 మధ్యాహ్నము 3-30 గంటలకే తెరవబడును. వీటికి సంబంధించిన నిబంధనలు, టెండరు ఫారములు కోరువారు యీ దిగువ సంతకముచేసిన అధికారి వద్దనుండి ధరభాస్తు మూలముగా పొంద వచ్చును. అట్టి దరఖాస్తు ఫారములు ప్రతి తహసీలికి రు 5 లు చొప్పున రిజిస్ట్రీ ద్వారానుగాని, ప్రభుత్వ ఖజానా (ట్రెజరీ) ద్వారానుగాని 'XXIII Medical Mise' పు జమకట్టి నకలు చలానా దరఖాస్తులో జతపరచి యీ క్రింది అధికారికి పంపవలెను. అట్టి ప్రతి టెండరు ఫారమునకు రు. 0-10 (పది పైసలు) చొప్పున అమ్మకపు పన్ను వసూలు చేయబడును.

క్రమ సంఖ్య	ప్రభుత్వ ఆసుపత్రుల పేర్లు	మంచముల సంఖ్య	ముందుగా ఆహారం కొరకు చేయించుకోవలసిన ధనము
1.	ప్రభుత్వ ఆసుపత్రి-తణుకు	50 మంచములు	రు. 24,500/-
2.	,, ,, కొవ్వూరు	32 ,,	రు. 22,000/-
3.	,, ,, పాలకొల్లు	30 ,,	రు. 13,650/-
4.	,, ,, నర్సాపురము	30 ,,	రు. 14,850/-
5.	,, ,, భీమవరము	16 ,,	రు. 9000/-
6.	,, ,, పోలవరము	8 ,,	రు. 3500/-
7.	,, ,, ఇంగారెడ్డిగూడెము	(14 మంచములకు పెంచవచ్చును)	రు. 4000/-
8.	,, ,, ఆచేవర్లి గూడెము	(30 మంచములకు పెంచవచ్చును)	రు. 5000/-
9.	,, ,, చింతలపూడి	8 మంచములు	రు. 1500/-
10.	,, ,, నిడదవోలు	8 మంచములు	రు. 1500/-

తదితర వివరములు యీ దిగువ సంతకముచేసిన అధికారి వద్దనుండి పొందవచ్చును.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి,
ఏ లూరు,
పశ్చిమ గోదావరిజిల్లా.

భారత వైమానిక దళంలో రిక్రూట్‌మెంట్

ఎలక్ట్రీషియన్ 1 మరియు రాడార్ మెకానిక్ (గ్రూప్ 1) ట్రేడ్‌లో పర్మనెంటు ఆధ్యర్థులను ఎన్నిక చేసేందుకై జరిగే రిక్రూట్‌మెంట్ కార్యక్రమం యీ క్రింది విధంగా వున్నది:

తేదీ	సమయం	పరీక్ష మరియు ఇంటర్వ్యూ జరుగుస్థలం
1972 జూలై 3 (సోమవారం)	08-00 గంటలు	ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ కార్యాలయం సికింద్రాబాద్, బోలెన్‌పల్లి, హైదరాబాద్-19

అర్హతలు: (i) ఆంధ్రప్రదేశ్‌కు చెందినవాడు మాత్రమే. (ii) వయస్సు 18 మరియు 22 1/2 సంవత్సరాల మధ్యవుండాలి. (1949 ఆగస్టు ఒకటవ తేదీకిముందు గాని, 1954 జూలై 3 వ తేదీ తర్వాతగాని జన్మించినవాడు అనర్హులు)

విద్యార్హతలు: (i) ఎలక్ట్రీషియన్ 1: మెట్రిక్యులేషన్ / హైయ్యర్ సెకండరీ/యస్. యస్. సి / యస్. యస్. యల్. సి. సైన్స్ సబ్జక్టులలో మరియు కేంద్రప్రభుత్వ సబార్డినేట్ సర్వీస్ రిక్రూట్‌మెంట్‌కై కేంద్రప్రభుత్వంచే గుర్తింప బడిన రాష్ట్ర పారిశ్రామిక్ కోర్సుంది పొందిన ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లమో 2 వ తరగతి లేదా ఆపైన చూచ్యులు పొంది వుండాలి. (ii) రాడార్ మెకానిక్: సైన్స్ సబ్జక్టులో మెట్రిక్యులేషన్ / హైయ్యర్ సెకండరీ మరియు ఎలక్ట్రానిక్స్ ఒకసబ్జక్టుగా ఔటికమ్యూనికేషన్ / రేడియో / ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్.

కనీస శారీరక ప్రమాణాలు: (ఎ) ఎత్తు: 152 40 సెంటీమీటర్లు (బి) బరువు: 47 67 కేజీలు (10½ పౌనులు). (సి) ఛాతీ: 76 20 సెంటీమీటర్లు (30"). ఛాతీ సమయంలో 81.28 సెంటీమీటర్లు (32"): వ్యత్యాసం వుండాలి. చూపు, వినగలశక్తి, సాధారణఆరోగ్యం చూచూలుగా వుండాలి. చెవి శుభ్రంగా వుండాలి.

పే త న ం మ రి యు అ ల వె న్సు లు

శిక్షణ కాలంలో	శిక్షణ తర్వాత
మొత్తం నెలసరి రు 203 లభిస్తుంది. ఆహారం, వస్త్రాలు వసతి స్టాండర్డ్, కిట్లు, వైద్యసౌకర్యం మొదలైనవి ఉచితంగా అభిస్తాయి.	డెసిగ్నేటేడ్ మరియు అంతవెస్సులు నెలసరి రు 280 లభిస్తుంది. ఆహారం, వస్త్రాలు వసతి, కిట్లు, వైద్యసౌకర్యం మొదలైనవి ఉచితంగా అభిస్తాయి. తర్వాత మాస్టర్ వారెంట్ ఆఫీసర్ వరకు ప్రమోషన్ వచ్చిన తరువాత నెలకు రు. 719.

సర్వీసు నియమ నిబంధనలు: 15 సంవత్సరాల కాన్సులర్ సర్వీసు అనంతరం 6 సంవత్సరాల రిజర్వు సర్వీసు. 55 సంవత్సరాలవరకు పొడిగింప వచ్చు

పెన్షను సౌకర్యం: సంవత్సరానికి 60 రోజుల సెలవు, 30 రోజుల క్వాజువల్ సెలవు. యిది సర్వీసు అవసరాలను సంబంధించి వుంటాయి ఉచిత రైల్వే వారెంట్ యితర ప్రయాణ రాయితీలు అభిస్తాయి

అవసరమగు సర్టిఫికేట్లు: (ఎ) ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు (మెట్రిక్/యస్. యస్. సి/యస్. యస్. యల్. సి / హెచ్. యస్. సి.) మరియు మార్కుల షీట్/మార్కుల మెమొరాండం (ప్రొవిజనల్ సర్టిఫికెట్లు మరియు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ ఆమోదింపబడవు) (బి) బోర్డు/రాష్ట్రాల్‌చెల్నిక్ నుండి ఒరిజినల్ డిస్చార్జ్, (సి) గవర్నమెంట్ ఆఫీసర్/హెడ్‌మాస్టర్/ప్రిన్సిపాల్ సంతకం కలిగిన గత ఆదుటెంలో ప్రవర్తన సర్టిఫికెట్. (డి) ఆంధ్రప్రదేశ్‌కు చెందని ఇతరరాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు యాక్టింది సర్టిఫికెట్లను సమర్పించాలి (1) తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో ఏరియర్ చేసే ఆ మేరకు కాలాంతం చేసి యినచో అభినుండి పొందిన సర్టిఫికెట్. (ii) ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వతంగా నివాసం వుంటుంటే ఆ మేరకు హెడ్‌మాస్టర్ మాజిస్ట్రేట్ నుండి సర్టిఫికెట్.

గమనిక: పైన పేర్కొన్న సర్టిఫికెట్లు ఒరిజినల్స్‌ను సమర్పించకపోతే పరీక్షలకు హాజరుచేయుండు అభ్యర్థులకు అనుమతి యివ్వబడదు. (2) అభ్యర్థులు ఒకసారి హాజరై ఎన్నిక కాలేకపోతే, పోయినసారి పరీక్షకు హాజరైన లేదీ తర్వాత మూడునెలలు గడచిలేచి ప్రస్తుతం తిరిగి హాజరు కావాలి.

ఎన్నిక: సాంకేతిక ట్రేడ్‌లో ఎన్నిక అభ్యర్థి ప్రతిభ, అభిరుచిలపై ఆధారపడి వుంటుంది. రిక్రూటింగ్ కార్యాలయంలో నిర్వహించబడే వివిధ పరీక్షలలో పెర్ఫార్మెన్స్ అభ్యర్థి ప్రతిభను బట్టి అనుగుణంగా కోటి తీసుకోవడం జరుగుతుంది. రిక్రూటింగ్ స్థలంలో వివిధ పరీక్షలు, వైద్య పరీక్షలు 8, 10 రోజుల వరకు జరుగుతాయి. అభ్యర్థులు సర్టిఫికేట్లు ప్రాంచేయు పాంఫెన్‌వెన్స్, ప్యాక్ చేసిన లగేజ్/బెడ్డింగ్ వెంటతెచ్చుకోవాలి.

ఖాళీలు, రిక్రూటింగ్ సౌకర్యాలను అభ్యర్థులే ఏర్పాటు చేసుకోవాలి మొదటి రోజున ఉదయం 6 గంటలకు అభ్యర్థులను హాజరుకే తర్వాత రోజులలో పరిగణించడం జరుగుతుంది.

davp 682(82)/72

అఘు పరిశ్రమల ద్వారా పట్టణ ప్రాంతాలలో ఉపాధి కల్పన

జూన్ 23 న హైదరాబాద్‌లో జరిగిన నిరుద్యోగ విద్యావంతుల ఉపాధికల్పనా పథకానికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చావన్ ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం.

నిరుద్యోగ సమస్య పెనుభూతంవలె చేతాన్ని ఎదరించి వుంది. 1971 ఆఖరు నాటికి దేశంలోని ఉపాధికల్పన కేంద్రాల రిజిస్ట్రేషన్ ప్రకారం నిరుద్యోగుల సంఖ్య 50 లక్షలకు మించి వున్నారని అంచనా వేయబడింది. ఇందులో సగానికి సగంమంది విద్యావంతులు వున్నారు. ఇంత భారీయెత్తున నిరుద్యోగసమస్య ఏర్పడటం ఏవిధంగా ఆలోచించినా విషయం. లక్షలాది పట్టుదలలో ఏవేవో వ్యాయాలు ఆవరించి వున్నాయని దీని భావం. ఆ సంధ్యాక ప్రకాశానికి ఆహ్వానం తక్షణం కనిన అవసరాలు అందులోటులో లేవని దీని భావం. విద్యావంతులో ఇట్టి దుర్భర పరిస్థితి ఏర్పడి పుండటం మరి దారుణ మైన విషయం. దీని అంతర్భాగమే మంచి మానవశక్తి సామర్థ్యాలు పని పాటలు లేకుండా నిష్ప్రయోజనంగా పుండటమే కాకుండా అసంతృప్తికి, నిరాశానిస్పృహ లను కూడా దారి తీస్తాయి, దీనిపర్యవసానం యువతలో ఉత్సాహం నశిస్తుంది. భారతదేశంలో 60,000 మంది ఇంజనీర్లు ప్రస్తుతం నిరుద్యోగులుగా వున్నారని అంచనా చేయబడింది. ఒక వ్యక్తి ఇంజనీరుగా తయారు కావాలంటే అతని తల్లితండ్రులు అతని ఫీజులు మున్నగు వాటిని చెల్లించడానికి ఆ మిత్య కొరకు సమాజం చేస్తున్నపెట్టుబడి అంతా కలిసిలే తం 1 రూ. 60,000 నుంచి రూ. 75,000 ల వరకు వుంటుందని కూడా లెక్కకట్టబడింది. అంటే, యువతలో